వేంకటేశ్వరస్వామి ఆలయంలో చండీహోమం



చండీహోమంలో పాల్గొన్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ నిజాంపేట్ రోడ్డులోని సెవెన్‌హిల్స్ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం చండీహోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో సత్యనారాయణ, పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా బ్రహ్మోత్సవాలు..

బాలానగర్ డివిజన్ పరిధిలోని సాయినగర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో 36వ బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామి వారికి పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్, హరిచందు, ఆలయ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, జనరల్ సెక్రెరీ బిచ్చయ్యనాయక్, అడ్వైజర్లు పీఎస్ మూర్తి, యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేత



స్కాలర్‌షిప్ అందుకున్న విద్యార్థులతో మాలవ్య మిషన్, అక్షయ విద్యా కమిటీ లెర్నింగ్ సెంటర్ ప్రతినిధులు

హైదర్‌నగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్‌లోని అక్షయ విద్యా కమ్యూనిటీ లెర్నింగ్ అండ్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్‌లో మాలవ్య శిక్షా సేవా ప్రకల్ప యోజన కింద బస్తీ ప్రాంతాల పేద విద్యార్థులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మాలవ్య మిషన్ హైదరాబాద్ అధ్యక్షుడు పదంచంద్ జైన్, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద విద్యార్థులను గుర్తించడంలో అక్షయ విద్యా ఫౌండేషన్ సహాయం అభినందనీయమన్నారు.

దుర్గమ్మకు పూజలు



భరత్‌నగర్ కాలనీ మహేశ్వరి నగర్‌లో జై దుర్గా భవానీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో మంగళవారం అమ్మవారు దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారికి పలువురు పూజలు చేశారు.



హైదర్‌నగర్‌లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

ఘనంగా సద్దుల బతుకమ్మ

హైదర్‌నగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో సోమవారం రాత్రి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబీర్ చెరువు కట్టమీద నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాక్షించారు.

హైదర్‌నగర్‌లో..

హైదర్‌నగర్‌లో సద్దుల బతుకమ్మ సంబరాలు వైభవంగా నిర్వహించారు. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు సిందం శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని సందడి చేశారు.

సునీతను ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం

బీఆర్‌ఎస్ కార్యకర్తలకు ఎమ్మెల్యే మాధవరం పిలుపు

కూకట్‌పల్లి, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను గెలిపించుకుందామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బీఆర్‌ఎస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఎర్రగడ్డలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉప ఎన్నికల్లో బీఆర్‌ఎస్ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు కృషిచేయాలన్నారు. ప్రజలు బీఆర్‌ఎస్ పాలన కోరుకుంటున్నారని, నాడు జరిగిన అభివృద్ధే నేటికీ కనిపిస్తుందనే విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. అక్టోబరు 5 నుంచి ఇంటింటి ప్రచారం చేయాలని, కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలన గురించి ప్రజలకు వివరించాలని సూచించారు.

ఆలయానికి 35కిలోల వెండి అందజేత..

సీతారామ దేవాలయంలో ఉన్న గోదాదేవి అమ్మవారి ఆలయ తలుపులకు తొడుగుల కోసం దాతలు వెండి అందిస్తున్నారు. కూకట్‌పల్లికి చెందిన రాధాకృష్ణ, ఝాన్సీలక్ష్మీ దంపతులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా 35 కిలోల వెండిని ఆలయ ఈవోకు అందజేశారు.



బీఆర్‌ఎస్ కార్యకర్తలతో సమావేశమైన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బీమా చెక్కు అందజేత..

ఓల్డుబోయినపల్లి, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో బీఆర్‌ఎస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా ఉన్న మీసాల నర్సింహ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బీఆర్‌ఎస్ సభ్యత్వం కలిగి ఉన్న నర్సింహకు పార్టీ తరఫున రూ.2 లక్షల బీమా సౌకర్యం ఉండటంతో ఆ మొత్తాన్ని మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కార్పొరేటర్ నర్సింహయాదవ్‌తో కలిసి ఆయన కుమార్తె సుజాకు అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఇర్ఫాన్, హరినాథ్ పాల్గొన్నారు.

వేడుక ఏదైనా ఇందుపల్లి వంటకాలే!

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): నగరంలో కేటరింగ్‌కు ప్రాధాన్యత పెరిగింది. చాలా మంది వంట నిపుణులు తయారు చేసిన వంటకాలను బాగా ఇష్టపడుతున్నారు. ప్రస్తుతం నగరంలో వేడుక ఏదైనా విజయవాడకు చెందిన ఇందుపల్లి వంటకాలు ఉండాల్సిందేనని భోజన ప్రియులు చెబుతున్నారు. నగరవాసులు తాము వండిన ఆహార పదార్థాలను రుచి చూస్తే ఎప్పటికీ మరిచిపోరని శ్రీ సాయి గణేష్ క్యాటరర్స్ నిర్వాహకుడు అజయ్ కుమార్ తెలిపారు. గత 25 ఏళ్లుగా కేపీహెచ్‌బీ గోకుల్ ప్లాట్స్ కేంద్రంగా సొంత కిచెన్ ఏర్పాటు చేసి పర్మినెంట్ కుక్స్‌తో క్యాటరింగ్ సేవలు అందిస్తున్నామన్నారు. కనీసం 50 మంది మొదలుకొని పది వేల మందికి సరిపడా కుటుంబాలు, స్నేహితులు, సహచరుల గెట్ టు గెదర్, గృహ ప్రవేశాలు, బర్త్‌డే, హాఫ్ శారీ ఫంక్షన్, వివాహ శుభకార్యం.. ఇలా వేడుక ఏదైనా సరే మమ్మల్ని సంప్రదించవచ్చని అన్నారు. సామాన్య ప్రజానీకాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి అవసరమైన వంటకాలను సరసమైన ధరలకే అందిస్తున్నామన్నారు. అలాగే సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖుల విలాసవంతమైన వేడుకలకు వారికి తగ్గట్టు మెనూ చేస్తామన్నారు. భోజన ప్రియుల కోరిక మేరకు రుచికరమైన వంటకాలను తయారు చేయడం తమ కేటరర్స్ ప్రత్యేకత అని అజయ్ కుమార్ వివరించారు.



అజయ్‌కుమార్, శ్రీ సాయి గణేష్ క్యాటరర్స్ నిర్వాహకుడు

ఇంటికే ఎఫ్ఐఆర్ కాపీ



వృద్ధురాలికి ఎఫ్ఐఆర్ కాపీ అందజేస్తున్న సీఐ

బాలానగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేసేందుకు బాలానగర్ పోలీసులు నడుం బిగించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి ఆదేశాల మేరకు సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టారు. తనకు తెలియకుండా తన అకౌంట్ నుంచి గుర్తుతెలియని వ్యక్తులు రూ.78 వేలు కాజేశారని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫిరోజ్‌గూడకు చెందిన సరికొండ భ్రమరాంబ(65) ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీని మంగళవారం ఉదయం ఆమె ఇంటికి వెళ్లి సీఐ టి.నర్సింహరాజు, ఎస్సై వినోద్ అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. వృద్ధులు, దివ్యాంగులు ఫిర్యాదు చేస్తే వారు ఇబ్బంది పడకుండా ఎఫ్ఐఆర్ కాపీలకు వారి ఇంటికి వెళ్లి అందజేయనున్నట్లు తెలిపారు.

విహారయాత్రలో విషాదం

- కృష్ణా నదిలో కూకట్‌పల్లి యువకుడి గల్లంతు

నాగార్జునసాగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): విహారయాత్రకు వెళ్లిన యువకుడు కృష్ణా నదిలో ఈతకు దిగి గల్లంతయ్యాడు. మంగళవారం మధ్యాహ్నం నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ హైలాన్ కాలనీ కొత్త వంతెన దిగువన ఉన్న ఆంజనేయస్వామి పుష్కర ఘాట్ వద్ద ఈ ఘటన జరిగింది. సాగర్ సీఐ శ్రీనునాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్‌పల్లికి చెందిన జ్ఞానేందర్, సుమన్, మణికంఠ, వెంకటేష్, హర్షవర్ధన్, చాణుక్య ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. సాగర్ సందర్శన నిమిత్తం మంగళవారం రెండు ద్విచక్రవాహనాలపై సాగర్‌కు చేరుకున్నారు. ప్రధాన డ్యామ్‌కు దిగువన ఉన్న పుష్కర ఘాట్ వద్ద ఈత కొట్టేందుకు నీటిలోకి దిగారు. సాగర్ 26 క్రస్ట్ గేట్లను ఎత్తి సుమారు 6 లక్షల క్యూసెక్కుల వరదను దిగువకు విడుదల చేస్తున్నందున వరద ఉధృతి అధికంగా ఉండటంతో చాణక్య(15) కొట్టుకుపోయాడు. స్నేహితులు 100కు కాల్ చేసి సమాచారమివ్వటంతో సీఐ శ్రీనునాయక్, ఎస్ఐ ముత్తయ్యతో ఘటనా స్థలానికి చేరుకుని జాలర్లతో గాలింపు చర్యలు చేపట్టారు. వరద ప్రవాహం అధికంగా ఉండటంతో యువకుడి ఆచూకీ లభ్యం కాలేదని సీఐ తెలిపారు. యువకుడి తల్లిదండ్రులు సుమన్, సౌమ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

యువకుడి అదృశ్యం



మహమ్మద్ అక్రమ్

అల్లాపూర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): తన కుమారుడు అదృశ్యమయ్యాడంటూ ఓ వ్యక్తి ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మహమ్మద్ అక్రమ్(28) డిగ్రీ వరకు చదువుకుని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. అక్రంకు పెళ్లి సంబంధాలు చూస్తున్నామని, ఒక కాలు కాస్త అవిటిగా ఉండటంతో ఎవరితో కలిసేవాడు కాదని అతడి తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌ఓ వెంకట్‌రెడ్డి తెలిపారు.

పల్లెబాట పట్టిన నగర ప్రజలు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): దసరా సెలవులతో మంగళవారం రాత్రి ఏపీకి వెళ్లే ఆర్టీసీ, ప్రైవేటు ట్రావెల్స్ అన్నీ ఫుల్ అయ్యాయి. నిజాంపేట్ రోడ్డు, కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి బస్టాపుల్లో బస్సుల కోసం ప్రయాణికులు వేచి చూశారు. దీంతో ఆ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. శుక్రవారం ఒక్కరోజు సెలవు పెట్టుకుంటే వరుసగా ఐదు రోజులు సెలవులు కలిసి వచ్చాయని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పేర్కొన్నారు. దీంతో ఇప్పటికే పిల్లలను పంపించిన తల్లిదండ్రులు మంగళవారం సాయంత్రం నుంచి బస్టాండ్లలో సొంతూర్లకు వెళ్లేందుకు క్యూ కట్టారు. నగరంలో ఎంజీబీఎస్, జేబీఎస్ తర్వాత అత్యంత రద్దీ బస్టాపుల్లో కేపీహెచ్‌బీ ఒకటి. దీంతో రాయలసీమ, కోస్తాంధ్ర వెళ్లే బస్సులన్నీ కిక్కిరిసిపోయాయి. ప్రయాణికుల అవసరాన్ని ట్రావెల్స్ భారీగా క్యాష్ చేసుకుంటున్నారు. నేడు కూడా ప్రయాణం చేసేందుకు టికెట్స్ రిజర్వు చేసుకుంటున్నారు. దీంతో ఆర్టీసీ కౌంటర్లతో పాటు ట్రావెల్ ఏజెంట్ల బుకింగ్ కేంద్రాల వద్ద జనం రద్దీ కనిపించింది.

నేడు బీహెచ్ఈఎల్‌లో ఆయుధ పూజ

ఖైల్‌కాలనీ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్ ఉత్పాదక పరికరాలను తయారు చేస్తూ దేశ మహారత్న సంస్థలలో ఒకటిగా గుర్తింపు పొందిన భారత భారీ విద్యుత్ పరికరాల సంస్థ (భెల్) ఆయుధ పూజలకు సిద్ధమైంది. పరిశ్రమలోని యంత్రాలకు ఏడాదికోసారి పూజలు చేసి దుర్గాదేవిని కొలచడం ఆనవాయితీగా వస్తుండడంతో బుధవారం ఆయుధ పూజలకు సర్వం సిద్ధం చేశారు. విజయదశమికి ముందు రోజున ఆయుధ పూజలు చేయడం ఆనవాయితీ కాగా, నేడు పరిశ్రమలోని అన్ని ప్రాంతాల్లో ఆయుధ పూజలు చేయనున్నారు. ఇందులో భాగంగా సంస్థలోని అన్ని ప్రధాన విభాగాలు, కేంద్రాలు, కార్యాలయాలను సుందరంగా అలంకరించి నూతన శోభను తీసుకువచ్చారు. దుర్గామాత కార్మికులకు రక్షగా ఉంటూ లక్షలాది కుటుంబాలను ఆదుకుంటోందని కార్మికుల నమ్మకం. సంస్థలోని ప్రధాన బ్లాకులైన 01, 02, 06, 51 బ్లాకులు, బ్లేడ్ షాప్,జీటీ ఎస్టేట్ కార్యాలయం, విద్యుత్ సబ్‌స్టేషన్‌లు, పంప్‌హౌస్ తదితర ప్రధాన ప్రాంతాలలో రెండు రోజుల నుంచే పండుగ హడావిడి మొదలవ్వగా ఆయా ప్రాంగణాలను పూలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.



స్కాలర్‌షిప్ అందుకున్న విద్యార్థులతో మాలవ్య మిషన్, అక్షయ విద్యా కమిటీ లెర్నింగ్ సెంటర్ ప్రతినిధులు

విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేత

హైదర్‌నగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్‌లోని అక్షయ విద్యా కమ్యూనిటీ లెర్నింగ్ అండ్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్‌లో మాలవ్య శిక్షా సేవా ప్రకల్ప యోజన కింద బస్తీ ప్రాంతాల పేద విద్యార్థులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మాలవ్య మిషన్ హైదరాబాద్ అధ్యక్షుడు పదంచంద్ జైన్, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద విద్యార్థులను గుర్తించడంలో అక్షయ విద్యా ఫౌండేషన్ సహాయం అభినందనీయమన్నారు.



చండీహోమంలో పాల్గొన్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

వేంకటేశ్వరస్వామి ఆలయంలో చండీహోమం

హైదర్‌నగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ నిజాంపేట్ రోడ్డులోని సెవెన్‌హిల్స్ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం చండీహోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో సత్యనారాయణ, పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా బ్రహ్మోత్సవాలు..

బాలానగర్ డివిజన్ పరిధిలోని సాయినగర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో 36వ బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారికి పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్, హరిచందు, ఆలయ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, జనరల్ సెక్రెరీ బిచ్చయ్యనాయక్, అడ్వైజర్లు పీఎస్ మూర్తి, యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్



హైదర్‌నగర్‌లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



బతుకమ్మతో కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి



బతుకమ్మ ఆడుతున్న కార్పొరేటర్ మంజులారఘునాథ్‌రెడ్డి

అంబరాన్నంటిన సద్దుల సంబురం

ఖైల్‌కాలనీ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సోమవారం రాత్రి, మంగళవారం నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్, ఎంఐజీకాలనీ, ఎల్ఐజీ, హెచ్ఐజీ, విద్యుత్ నగర్‌లలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎంఐజీకాలనీలో నిర్వహించిన వేడుకల్లో కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి బతుకమ్మకు పూజలు చేసి మహిళలతో కలిసి ఆడిపాడారు. వేముకుంట మహాశక్తి లలితా పోచమ్మ తల్లి దేవాలయంలో జరిగిన వేడుకల్లో చందానగర్ కార్పొరేటర్ మంజులారఘునాథ్‌రెడ్డి పాల్గొని సందడి చేశారు.

ఆల్విన్‌కాలనీలో..

హైదర్‌నగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో సోమవారం రాత్రి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబీర్ చెరువు కట్టమీద నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాక్షించారు.

హైదర్‌నగర్‌లో..

హైదర్‌నగర్‌లో సద్దుల బతుకమ్మ సంబరాలు వైభవంగా నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిందం శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని సందడి చేశారు.



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న బీసీ యువగళం సభ్యులు

బీసీ యువగళం ఆధ్వర్యంలో..

గచ్చిబౌలి, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నల్లగండ్ల, గచ్చిబౌలి గోపన్‌పల్లిలో బీసీ యువగళం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు నిరుడి కిరణ్‌కుమార్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పలువురు మహిళలు పాల్గొని బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ దినేష్‌చౌదరి, వైఎస్ఆర్‌సీపీ నాయకురాలు శ్యామల, కాంగ్రెస్ నాయకులు బాలరాజ్‌ముదిరాజ్, రేవంత్‌ముదిరాజ్, వంశీ, ఆదిత్య ముదిరాజ్, భాస్కర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ ఆడుతున్న మహిళలు



చందానగర్ పీజేఆర్ స్టేడియంలో బతుకమ్మతో కార్పొరేటర్ పూజిత



భారతీనగర్‌లో బతుకమ్మ సంబురాలు



హఫీజ్‌పేట్ ఆలయ కమిటీ, హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ తయారు చేసిన వారికి నగదు బహుమతి అందిస్తున్న బాలింగ్ సత్తయ్య మెమోరియల్ ఫౌండేషన్ నిర్వాహకుడు విక్రమ్‌గౌడ్

మొక్కలు నాటి భూమాతను రక్షించుకుందాం

● ఎస్కీ డైరెక్టర్ రామేశ్వరరావు



ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్కీ డైరెక్టర్ రామేశ్వరరావు

రాయదుర్గం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మొక్కలను నాటి భూమాతను రక్షించుకుందామని ఎస్కీ డైరెక్టర్ రామేశ్వరరావు అన్నారు. మంగళవారం గచ్చిబౌలిలోని ఎస్కీ కళాశాలలో ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెట్లు కాలుష్యాన్ని తగ్గించడంలో దోహదపడతాయని, ఒక చెట్టును కూల్చితే వంద చెట్లు నాటే విధంగా ప్రజల్లో మార్పు రావాలన్నారు. కేంద్ర రవాణా హై వేస్ దేశం మొత్తం మీద గుర్తించిన 12 ప్రముఖ సంస్థలలో హైదరాబాద్‌లోని ఎస్కీ ఒకటని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పవర్ అండ్ ఎనర్జీ హెడ్ విద్యాసాగర్, సివిల్ అండ్ ట్రాన్స్‌పోర్టు హెడ్ డాక్టర్ ఆర్.వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కబ్జాదారుల బారినుంచి నా స్థలాన్ని కాపాడండి

● ప్రభుత్వానికి సయ్యద్ మీర్ విజ్ఞప్తి



మాట్లాడుతున్న సయ్యద్ మీర్

పంజాగుట్ట, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): కష్టపడి కొనుగోలు చేసిన భూమిపై కబ్జాదారుల కన్ను పడిందని, సుప్రీంకోర్టులో కేసు ఉన్నా, స్థలంపై స్టేటస్ కో ఉన్నా కబ్జాదారుల ఆగడాలు మితిమీరుతున్నాయని సయ్యద్ మీర్ ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నాడు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయవాది కిషోర్‌కుమార్‌తో కలిసి ఆయన తన గోడు వెళ్లబోసుకున్నాడు. 1984లో తాను కుద్రతుఉన్నిసా బేగం వద్ద శేరిలింగంపల్లి మండలం హఫీజ్‌పేట్ వద్ద సర్వే నంబర్ 78లో 2.30 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేశానని, నిబంధనల మేరకు ప్లాట్లు చేశానని చెప్పాడు. ఆ స్థలాన్ని కొందరు వివాదాస్పదం చేసే ప్రయత్నం చేయగా కోర్టును ఆశ్రయించానని.. హైకోర్టు, సుప్రీంకోర్టు తనకు అనుకూలంగా స్థలంపై స్టేటస్ కో విధించిందన్నాడు. అయితే కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని, పనులను అడ్డుకునేందుకు ప్రయత్నించగా బెదిరింపులకు పాల్పడి దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా పట్టించుకోలేదని వాపోయాడు. స్థానిక తహసీల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్, సైబరాబాద్ సీపీకి ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదని, ప్రభుత్వం స్పందించి కబ్జాదారులపై చర్యలు తీసుకోవడంతో పాటు తనకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశాడు.

పదిరోజులైనా విధులకు హాజరు కాని జగద్గిరిగుట్ట కొత్త సీఐ

జీడిమెట్ల,సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట కొత్త సీఐ పది రోజులైనా విధులకు హాజరు కాకపోవడంతో ఆయన సీటు ఖాళీగా దర్శనమిస్తోంది. సీఐ అందుబాటులో లేకపోవడంతో వివిధ పనులపై వస్తున్న ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. జగద్గిరిగుట్ట సీఐగా విధులు నిర్వహిస్తున్న నర్సింహను పది రోజుల క్రితం సీపీ కార్యాలయానికి బదిలీ చేస్తూ సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఆదేశాలు జారీ చేశారు. ఆయన స్థానంలో కూకట్‌పల్లి డీఐగా పనిచేస్తున్న బి. వెంకటేశంను నియమించారు. నర్సింహ అదే రోజు బదిలీపై వెళ్లిపోయినా వెంకటేశం జగద్గిరిగుట్ట సీఐగా బాధ్యతలు తీసుకున్నా విధులకు రావడానికి విముఖ చూపుతున్నట్టు సిబ్బంది పేర్కొంటున్నారు. తనకు అనారోగ్యంగా ఉందని సెలవు పెట్టిన సీఐ. డీఐకి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించి పది రోజులుగా విధులకు రావడం లేదని సిబ్బంది అంటున్నారు. ఏదేమైనా జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌లో సీఐ లేకపోవడంతో వివిధ పనులపై వస్తున్న ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.


శ్రీనివాస్‌నగర్‌లో బతుకమ్మలతో వస్తున్న యువతులు


కుత్బుల్లాపూర్ గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న కార్పొరేటర్ తారా చంద్రారెడ్డి


దూలపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


మహాదేవపురం కాలనీలో బతుకమ్మలతో మహిళలు, చిన్నారులు


బతుకమ్మను నిమజ్జన ఘాట్‌కు తీసుకెళ్తున్న బాలిక

చిత్తూ చిత్తూల బొమ్మ.. శివుని ముద్దుల గుమ్మ..


ఏపీహెచ్‌బీ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

● భక్తిశ్రద్ధలతో సద్దుల బతుకమ్మ వేడుకలు

'చిత్తూ చిత్తూల బొమ్మ.. శివుని ముద్దుల గుమ్మ', 'రామ రామ ఉయ్యాలో రామనే శ్రీరామ ఉయ్యాలో', 'ఒక్కేసి పువ్వేసి చందమామ, ఒక్క జాములాయే చందమామ' అంటూ ఊరు, వాడ బతుకమ్మ పాటలతో హోరెత్తాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పూల పండుగ అంబరాన్ని అంటింది పండుగ చివరి రోజైన మంగళవారం సద్దుల సంబరాలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి, మధ్య గౌరవమ్మను పెట్టి చల్లంగా చూడు తల్లీ అంటూ వేడుకున్నారు. సాయంత్రం బతుకమ్మలను ఒక చోటకు చేర్చి , వాటి చుట్టూ తిరుగుతూ ఆడి, పాడారు. అనంతరం నీటి కొలన్‌లో నిమజ్జనం చేశారు. -కుత్బుల్లాపూర్ జోన్‌బృందం,సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి)


జీడిమెట్ల గ్రామంలో..


బాచుపల్లిలో సద్దుల బతుకమ్మ వేడుకల్లో కొలన్ హన్మంత్‌రెడ్డి తదితరులు


నిజాంపేట కార్పొరేషన్ ప్రశాంతిహిల్స్ కాలనీలో...



కాత్యాయనీ కరుణించు


దూలపల్లి ఆలయంలో మహిషాసుర మర్దినిగా దర్శనమిచ్చిన అమ్మవారు

● వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా అమ్మ వారు రోజు కో అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. నియో జకవర్గంలోని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలు, కుత్బు ల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధి లోని ఆలయాలు, మండపాల్లో అమ్మవారికి భక్త లు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఆల యాల్లో జరిగిన కుంకుమార్చనలు, హోమంలో భక్తులు పూజలు నిర్వహించారు.


భగత్‌సింగ్‌నగర్‌లోని అమ్మవారి మండపంలో పూజలు చేసిన మేడ్చల్ అర్బన్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పత్తి సతీష్


గాజులరామారం, కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్లలో మంగళవారం జరిగిన ఆయుధ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్, డీసీలు మల్లారెడ్డి, నర్సింహ తదితరులు


బహదూర్‌పల్లిలోని దుర్గామాత గుడిలో అన్నదానం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి


రుక్మిణీ ఎస్టేట్‌లోని దుర్గా వినాయక వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేసున్న భక్తులు


భగత్‌సింగ్‌నగర్‌లో దుర్గామాత పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు బొంగునూరి కిషోర్‌రెడ్డి తదితరులు

అక్రమ షెడ్లపై చర్యలు తీసుకోవాలి: సీపీఐ

దుండిగల్, సెప్టెంబరు 30 (ఆంధ్ర జ్యోతి): నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమంగా నిర్మించిన షెడ్లు, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న షెడ్లను తొలగించాలని సీపీఐ నాయకులు కోరారు. ఈ మేరకు బాచుపల్లి మండల కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ రెవెన్యూ అధికారి రమేష్ కు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పత్రం అందజేసిన వారిలో సీపీఐ నాయకులు ఆసి యాదయ్య, దస్తగిరి ఉన్నారు.


ఏఎంసీ కృష్ణ దంపతులను సన్మానిస్తున్న డీసీ నర్సింహ తదితరులు

సర్కిల్ ఏఎంసీ ఉద్యోగ విరమణ

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ మంగళవారం ఉద్యోగ విరమణ పొందారు. గాజుల రామారంలోని మహారాజా గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో డీసీ నర్సింహ, ఇతర అధికారులు కృష్ణ దంపతులను సన్మానించారు. ఇంత కాలం ఆయన చేసిన సేవలను కొనియాడి అభినందించారు. కార్యక్రమంలో సర్కిల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు,
నాయకులకు, కార్యకర్తలకు,
బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు
దసరా, దీపావళి
శుభాకాంక్షలు
కొలను హన్మంత్ రెడ్డి
ఇంచార్జ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ